# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 131 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 07 ఏప్రిల్ 2026 | పేజీలు : 4




ఉత్సాహంగా హిందూ సమ్మేళనం 3



## గ్రీవెన్స్ దరఖాస్తులపై
# స్పెషల్ ఫోకస్..

- అర్జీలను త్వరగా పరిష్కరించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

3 లో



2 లో

## ఘనంగా బీజేపీ
# ఆవిర్భావ దినోత్సవం



# దళిత సేవలకు
# దక్కిన గౌరవం

- జనగామ జిల్లాలో ముగ్గురికి దళిత రత్న అవార్డులు

3 లో




# గ్రీవెన్స్ దరఖాస్తులపై ఫోకస్..

- **అర్జీలను త్వరగా పరిష్కరించాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 286 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. గిన్నిగడ్డ, జనగామ ప్రాంతానికి చెందిన దైదా స్వప్న తాను చాలా నిరుపేద కుటుంబం, నా భర్త మరణించినారు, నేను పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా న్యూ వాసి కొండ బోయిన శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు, ఏలాంటి భూములు లేవు ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను, కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షోలోన్, ఆర్డీఓ (స్టేషన్గన్పూర్) వెంకన్న, డీఆర్డీఓ వసంత తదితరులు పాల్గొన్నారు.







## కరాటే శిక్షణతో విద్యార్థినులకు ఆత్మరక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** మండలంలోని చౌడారం జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ముగింపు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మిట్టపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్ష ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా గత మూడు నెలలుగా విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో విద్యార్థినులకు ఆపద సమయాలలో తమను తాము రక్షించు కొనేందుకు ఆత్మరక్షణ విద్యలో మెలుకువలతో పాటు, పంచులు, కిక్కులు, బ్లాక్స్, కటాస్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, వేణుగోపాల్, మనోజ్, సత్యనారాయణ, శ్రీధర్, మంజుల, బాలమల్లయ్య, రత్నాదేవి, రాహుల్, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి బూతు స్థాయిలో జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి రాష్ట్ర నాయకులు రమేష్ శివరాజ్ యాదవ్, జగదీశ్, పోటీ చేసిన ప్రతి ఒక్క కౌన్సిలర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రాములు, కార్తీక్ , శశిధర్, శ్రీలత, డాక్టర్ కల్నాల్ భిక్షపతి, అశోక్, రక్తార్ సింగ్ చందు మహేష్ శివ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అక్కన్నపేటలో..

అక్కన్నపేట, మన చౌరాస్తా : అక్కన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగరవేసి, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏప్రిల్ 6 భారతీయ జనతా పార్టీ స్థాపన దినోత్సవం ఎంతో గర్వకారణమని తెలిపారు. 1980లో స్థాపించబడిన ఈ పార్టీ దేశభక్తి, సేవాభావం, ప్రజల పట్ల నిబద్ధతతో ప్రారంభమైన గొప్ప ప్రయాణానికి నాంది అని పేర్కొన్నారు. అప్పటి నుంచి అభివృద్ధి, మంచి పాలన, ప్రతి పౌరుడి సంక్షేమం కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ రోజు మనకు సమాజం పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేస్తుందని, సేవ చేయడం, ప్రజలను రక్షించడం, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు నిర్మించడం మనందరి కర్తవ్యమని నాయకులు పేర్కొన్నారు. అలాగే రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, కిషన్ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొల్లపల్లి వీరాచారి, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, సీనియర్ నాయకులు తీగుల శ్రీనివాస్, నునావత్ మోహన్ నాయక్, మాజీ సర్పంచ్‌లు నందదారం ఎల్లయ్య, చందవైన కుమార్, మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్, జంగపల్లి శ్రీనివాస్, మేడ వేణి, స్వరూప, ముఖిస సమ్మిరెడ్డి, సంక్రే సంతోష్, అనిల్ నాయక్, కళ్యాణ్, విష్ణు, సలేంద్ర, తిరుపతి, జంగపల్లి యాదగిరి, కండ్ల సంజీవరెడ్డి, జీల కనకయ్య, ప్రభాకర్ రెడ్డి, రజనీకాంత్, రమేష్ కుమార్, రాజు, కిరణ్, సదయ్య, మధు రాజు తదితరులు పాల్గొన్నారు.







## భీమదేవరపల్లిలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కేంద్రంలోని పార్టీ ఆఫీసు నందు పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఎగురవేసి పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, ప్రధాన మంత్రి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, కొత్తకొండ సర్పంచ్ రమా రమేష్, నాయకులు ఊస కోయిల కిషన్, శనిగరపు ఐలయ్య, గుండెల్ని సదానందం, దొంగల వేణు, చిదూరాల రమేష్, దుర్గా సింగ్, దొంగల రాణా ప్రతాప్, బొజ్జపురి పృథ్వీరాజ్, మహిళా నాయకురాలు అంబీర్, కవిత, బొల్లంపల్లి శ్యామ్, అయితే సాయి, రచ్చ జ్ఞానేశ్వర్, సింగం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి, వర్ధంతి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్కతుర్తి, మన చౌరాస్తా : ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహుజన మహనీయుల జయంతి-వర్ధంతి ఉత్సవాల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక ఘనంగా నిర్వహించారు. సామాజిక చైతన్యం పెంపొందించడంలో ముందుండే ఈ కమిటీ, కొత్త కమిటీ ఏర్పాటుతో సేవా కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురానుంది. మాజీ చైర్మన్ పాక రమేష్, కమిటీ రూపకర్త దాట్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో యువ నాయకుడు అంబాల సుమన్‌ను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆయన నాయకత్వంలో కమిటీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. నూతన కమిటీలో వైస్ చైర్మన్‌గా తండా మొండయ్య, ప్రధాన కార్యదర్శిగా బొంకూరి కార్తీక్, సహాయ కార్యదర్శులుగా చదిరం రాకేష్, జూపాక శ్రీను, కోశాధికారిగా మేకల కిషన్ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య సలహాదారులుగా ఆరేపల్లి చంద్రమౌళి, ఎర్ర ప్రకాష్, శనిగరం వెంకటేష్ నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా నార్లగిరి శ్రీనివాస్, అంబాల ఆనంద్, పాక రమేష్, శనిగరం రాజకుమార్ బాధ్యతలు చేపట్టగా, గౌరవ సభ్యులుగా బొంకూరి యాదగిరి, అంబాల నాగేష్, అంబాల రూపేష్, మైస ప్రశాంత్, గూడెం వినయ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, శనిగరం సుమన్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ కమిటీ ముందుంటుందని, అంబాల సుమన్ నాయకత్వంలో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ కమిటీ, కొత్త కార్యవర్గంతో మరింత చురుకుగా పనిచేస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




# దళిత సేవలకు దక్కిన గౌరవం

**జనగామ/హుస్నాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు యాస శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మక 'దళిత రత్న' అవార్డు ప్రదానం చేశారు. సాంఘిక, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు, అలాగే మాల మహానాడు సంస్థ కోసం అందించిన విశేష సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డు అందించేందుకు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కృషి చేశారు. ఈ సందర్భంగా యాస శ్రీనివాస్ మాట్లాడుతూ, తనకు ఈ గౌరవం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, దళితుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. అదేవిధంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్‌తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



### జనగామ నుంచి ముగ్గురికి...

జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన యాసారపు కర్ణాకర్, యశ్వంతాపూర్ గ్రామానికి చెందిన మచ్చ కుమార్, ఇరుగు సిద్ధులు సైతం 'దళిత రత్న' అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కో చైర్మన్ డి సుదర్శన్ బాబు, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా యాసరపు కర్ణాకర్ మాట్లాడుతూ సామాజిక సేవ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో దళిత బహుజన హక్కుల సాధన కోసం పనిచేస్తున్న తనను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

### సన్మానించిన ఎమ్మెల్యే

దళిత రత్న అవార్డు గ్రహీత ఇరుగు సిద్ధులును జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం ఇరుగు సిద్ధులు చేసిన సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం కృషి చేయడం అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో జనగామ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, బిఆర్ఎస్ నాయకులు మల్లిగారి రాజు, తముసిపట్ల విజయ్ కుమార్, రావెల రవి పాల్గొన్నారు.



# పాలకుర్తిలో హిందూ సమ్మేళనం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు. ప్రముఖ పూజ్య బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ, శ్రీ శ్రీ యోగేష్ ప్రభూజీ, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీంద్ర, ప్రముఖ జర్నలిస్ట్ నవత రాకతో ప్రదర్శన చేపట్టారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. హిందువుల జీవన విధానంతో పాటు భగవద్గీత, ఇతిహాసాలు వంటి ఇతర అంశాలపై వక్తలు ప్రసంగించారు. హిందూ సమ్మేళనంలో చిన్నారులు, బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక పెద్దలు హిందువుల పూర్వపరాలపై హితబోధ చేశారు. జీవన విధానంతో మార్పులను ప్రజలకు వివరించారు. దేవగిరి రామన్న, సింగ వెంకట్ రాజు, రామగిరి నాగరాజు, ఇమ్మడి దామోదర్, తాళ్ల సోమనారాయణ, ముచ్చింతల ప్రసాదరావు, తాళ్లపల్లి రత్నాకర్, చిలకమారి సోమేశ్వర్, తమ్మి రాంబాబు, కడార్ల భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సిలిండర్లను పట్టివేత

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్లు నిల్వ చేసి రీఫిల్లింగ్ చేస్తున్నారనే పక్కా సమాచారంతో జనగామ డీటి సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ లచ్చు నాయక్ ఏఆర్ఐ అశోక్ స్థానిక పోలీస్ సిబ్బంది సంయుక్తంగా సోమవారం దేవరుప్పుల మండలంలో ఆకస్మిక దాడులు నిర్వహించి కోలుకొండ సింగరాజుపల్లి గ్రామాలలో 23 సిలిండర్లను స్వాధీనం చేసుకొని 6ఏ కేసు నమోదు చేసినట్లు డీటి సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ లచ్చు నాయక్ తెలిపారు. దాబాలు రెస్టారెంట్లు హోటల్ లు బేకరీలు టీ పాయింట్స్ మిర్చి బండిల యాజమానులు వ్యాపారస్తులు కమర్షల్ సిలిండర్లు మాత్రమే వినియోగిచాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.





# 'రోటరీ' ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్ల పంపిణీ

కొడకండ్ల, మన చౌరాస్తా : గ్రామీణ ప్రాంతాల్లో చదువు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికలకు తోడ్పాటు అందించేందుకు వరంగల్ రోటరీ క్లబ్ ముందుకు వచ్చింది. జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు వరంగల్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహరావు ఆధ్వర్యంలో 10 సైకిళ్లను పంపిణీ చేశారు. బోడోనికుంట తండా వంటి దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ పాఠశాలకు రావడానికి సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి అశోక్




రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో వారి చదువుకు ఆటంకం కలగకుండా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహరావు మాట్లాడుతూ "పిల్లలు ముఖ్యంగా బాలికలు విద్యలో ముందుకు సాగాలి. రవాణా సమస్యల కారణంగా ఎవ్వరూ చదువును మధ్యలో వదిలేయకూడదు" అని అన్నారు. అలాగే "విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది. ప్రతి విద్యార్థి తన కలలను నిజం చేసుకోవాలంటే విద్య అనివార్యం. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజం బాధ్యత" అని పేర్కొన్నారు. "బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. వారు చదివితే కుటుంబం, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది" అని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి అశోక్ రెడ్డి, బూర్గుల ఫౌండేషన్ అధ్యక్షులు బూర్గుల కమలాకర్, మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునుగంటి వెంకటేశ్వరరావు, బోడోనికుంట తండా సర్పంచ్ బానోతు రవి, మొండ్రాయి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


# ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించండి : కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి 27 వరకు జరిగే ఓపెన్ స్కూల్ పది పరీక్షలకు (4) పరీక్షా కేంద్రాల్లో (833) మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు (9) పరీక్షా కేంద్రాల్లో (2041) మందితో కలిపి మొత్తం (13) పరీక్ష కేంద్రాల్లో (2874) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం స్వాతి, ఏసీజీఈ రవి కుమార్, ఏపీఓ శ్రీధర్, విద్యుత్, పోస్టల్ శాఖ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పెద్ది డిజిటల్ హక్కుల కోసం

# నెట్‌ఫ్లిక్స్ పోటీ

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా, రిలీజ్‌కు ముందే భారీ డీల్‌తో 'పెద్ది' సినిమా ట్రేడ్ వర్గాల్లోనే కాకుండా అభిమానుల్లోనూ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**